# ప్రభుత్వాసుపత్రి నందు మున్సిపల్ వర్కర్లకు వైద్య పరీక్షలు



**- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజప్ప**

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు సోమవారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ సిబ్బందికి స్వచ్ఛతహీ కార్యక్రమం పురస్కరించుకుని, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ టి.సతీష్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శానిటరీ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, ఆసుపత్రి వైద్యులు డా.ఉమా మహేశ్వరి, డా.ఎ.శ్రీనివాస్, హెడ్‌సిస్టర్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమల, వైద్య సిబ్బంది, శానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,24 సెప్టెంబర్ 2024



# ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.3 వేల ఆర్ధిక సాయం

**- 394 మంది వరద బాధిత కుటుంబాలకు అందజేత**

**- వరద బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి చెక్ అందించిన మంత్రి కందుల దుర్గేష్**

**- రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా**

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** భారీవర్షాలు,వరదల వరద ముంపుకు గురైన 394 మంది వరద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.3వేల ఆర్ధిక సాయాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామంలో వరద బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం తరపున చెక్ లను అందించారు. అదే విధంగా ఇటీవల దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన నిడదవోలు మండలం ఉనకరమిల్లి గ్రామానికి చెందిన బొక్కా ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి మంత్రి అందజేశారు.అంతేగాక వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి మంత్రి దుర్గేష్ రూ.25 వేలు సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు.ఎవరూఅధైర్యపడవద్దని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. తమ వంతు సాయంగా అందజేసిన ఆర్ధిక సాయం పిల్లలు చదువుకోవడానికి,కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల ఎర్రకాలువ పొంగి పంట నష్టం సంభవించినప్పుడు, కొన్ని గ్రామాల్లో మోకాల్లోతు నీళ్లు వచ్చినప్పుడు తాము స్వయంగా పర్యటించామన్నారు.



ప్రజల కష్టాలు కళ్లారా చూశామన్నారు. తొలుత ఎన్యూమరేషన్ చేసినప్పుడు 174 మందిని ఎంపిక చేశామని, అనంతరం కలెక్టర్ తో కలిసి మరో 220 మందిని ఎన్యూమరేషన్ జాబితాలో చేర్చి మొత్తం 394 మందికి బాధితులు నష్టపోయారని గుర్తించామన్నారు. ఒక గ్రామంలో ఇంచుమించు చాలా మందిని ఎంపికచేశామన్నారు. ఇటీవల జంగారెడ్డి సమీపంలో రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందగా, ఆయా బాధిత కుటుంబాలకు సత్వరమే ఎక్స్ గ్రేషియా అందించామని గుర్తుచేశారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మేమున్నామని ఆదుకునే, భరోసానిచ్చే ప్రభుత్వంకూటమి ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రం నుండి సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ ప్రజల వద్దకు కష్టం రానీయకుండా చూస్తున్నారన్నారు.పంటలు నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించామన్నారు. గత ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో చేయలేని పనులు కేవలం 100 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరద బాధిత కుటుంబాలకు వ్యక్తిగతంగా తన కష్టార్జితం, సినిమాల ద్వారా సంపాదించిన సొమ్ము రూ.6 కోట్ల ఆర్ధిక సాయం చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించి విజయవాడ నగరాన్ని 9 రోజుల్లోనేయథాస్థితికి తీసుకురావడం మామూలు విషయం కాదన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం డి.ముప్పవరం గ్రామంలో1 సెప్టెంబర్ నుండి 30 సెప్టెంబర్ దాకా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగానిర్వహించిన సీమంతాల కార్యక్రమానికి హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మహిళలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూర్గుల శేషారావు, మండల తహసిల్దార్ బి నాగరాజు నాయక్, స్థానిక నాయకులు పి.వెంకటరత్నం, పాల వీరస్వామి, రమేష్, సతీష్, పి బాబి, కే సుబ్బారావు,కే.నాగమణికంఠ, పి.చిరంజీవి, ఎం.ప్రసాద్, సర్పంచ్, పి.శివరామకృష్ణ, బండి సత్యనారాయణ, సింగంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- డాక్టర్ ఆర్ రమేష్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ**

**- ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ ప్రారంభోత్సవ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోటరీ బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఆర్ రమేష్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవండి అని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు, డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపాల్‌సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐగౌరీ ప్రియ, ఎల్.దివాకరరావు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# హుస్సేన్ పురం గ్రామాన్ని సందర్శించిన రంగనాథ్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** హుస్సేన్ పురం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ ఇటీవల గాయపడటం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప గారి తనయుడు నిమ్మకాయల రంగనాథ్ సోమవారం గ్రామానికి విచ్చేసి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని..వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగినది. అదేవిధంగా గాయపడిన ముప్పిడి వెంకటరమణని కూడా రంగనాథ్ పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు చల్లా బజ్జీ మరియు కార్యకర్తలు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
అదేవిధంగా గ్రామానికి విచ్చేసి యువ నాయకులను హుస్సేన్‌పురం సచివాలయం సిబ్బంది మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# దీపావళి నుండి ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు



**- పేద ప్రజల కంట కన్నీరు తుడిచేందుకే కూటమి ప్రభుత్వం**

**- "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు, మేజర్ న్యూస్ :** పేద ప్రజల కంట కన్నీరు తుడిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా సోమవారం ఉదయం నిడదవోలు రూరల్ మండలం డి. ముప్పవరం గ్రామంలో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ హాజరయ్యారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లిన మంత్రి గడిచిన 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకొని ప్రజామోదం తర్వాత ఇంటిపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను మంత్రి అతికించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, నేతలు వచ్చి ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం కాదు సాక్షాత్తు గ్రామ ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అని మెచ్చుకున్నారన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజలు విశ్వసించారు కాబట్టే భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పనితీరు బాగోలేదు కాబట్టే, ప్రజలను వంచించింది కాబట్టే ఇంటికి పంపించారని విమర్శించారు. గత ప్రభుత్వం 5 ఏళ్ల పాలనా కాలంలో చేయని పనులను కూటమి ప్రభుత్వం కేవలం నెల రోజుల్లోనే చేసి చూపించిందన్నారు. చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని, ప్రజలు చిరునవ్వుతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎక్కడ స్త్రీ ఆనందంగా ఉంటుందో ఆ ఇళ్లు, ఆ గ్రామం, ఆ ప్రాంతం, ఆ రాష్ట్రం అద్భుతంగా విరాజిల్లుతుందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను 3 వేల నుండి 4వేలకు పెంచిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలతో కలిపి జూలై 1వ తేదీన ప్రజలకు ఇంటి వద్దనే రూ.7000 పెన్షన్ అదించామన్నారు. వాలంటీర్లు లేకపోయినా గ్రామ సచివాలయ ఉద్యోగులతో ఆగస్టు, సెప్టెంబర్ లో గుమ్మం వద్దనే ఒకటో తేదీనే పెన్షన్లు అందించామని గుర్తుచేశారు. ఒక్కో సందర్భంలో ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందురోజే అందించామన్నారు. గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా వదలకుండా ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందన్నారు. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని వివరించారు. ప్రజల్లో వెలుగులు నింపేందుకు దీపావళి రోజు నుండే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. 100 రోజుల్లో చాలా మంచి పనులు చేశాం. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందుతాం. అందుకే ఇది మంచి ప్రభుత్వం అని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఎంపీటీసీ ఎస్.సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి దుర్గేష్, ఎంపీడీవో శామ్యూల్, తహసిల్దార్ బి. నాగరాజు నాయక్, సర్పంచ్ నాగిరెడ్డి నాగదేవి, ఉప సర్పంచ్ బి.బ్రహ్మాజీ, స్థానిక నాయకులు వి.సూర్యారావు, ఎం.దుర్గారావు, రంగా రమేష్, పాల వీరాస్వామి, మేడిచర్ల మాధవరావు, పెన్నాడ యజ్ఞేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటేలో కోట విద్యార్థుల ప్రతిభ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఇటీవల చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సామర్లకోట శంకర్ కరాటే పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనపరిచారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ నుంచి పాల్గొన్న విద్యార్దుల్లో సామర్లకోట విద్యార్థులు నలుగురు పతాకాలు సాధించారు. బాలికల సబ్ జూనియర్ విభాగంలో ఎం.ప్రణతి సిల్వర్, డి.వర్షిత పద్మావతి సిల్వర్ మెడల్స్ సాధించగా బాలుర సబ్ జూనియర్ కేటగిరిలో ఎస్.సాయి తేజేష్ బ్రౌన్జ్, వి.కుష్వంత్ బ్రౌన్జ్ మెడల్స్ సాధించినట్టు కోచ్ డి.శంకర్ చెప్పారు. అత్యంత క్లిష్టమైన పోటీల్లో సామర్లకోట విద్యార్థులు నలుగురు పాతకాలు సాధించడంతో వారిని, వారికి తర్ఫీదునిచ్చిన కోచ్ శంకర్‌ను సామర్లకోట లైన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర డిస్ట్రిక్ట్ చైర్మన్ చిత్తూరి వీర్రాజు (రాజా), లయన్స్ డిస్టిక్ గవర్నర్ ఈదల ఈశ్వర్ కుమార్, నాయకులు శివ నాగకృష్ణ, మేకా శ్రీనువాసు తదితరులు అభినందించారు.

# మార్కెట్ శ్రీ వెంకటేశ్వరస్వామికి గో క్షీరాభిషేకం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** కలియుగ ఇలవేల్పు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు జగన్ ప్రభుత్వం శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారైన నేతిని ఉపయోగించి స్వామి వారి పవిత్రతను భ్రష్టు పట్టించారని, స్వామి పవిత్రతను తిరిగి నిలిపేందుకు, పాప ప్రాయశ్చిత్తం కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా సోమవారం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నందు శ్రీ వెంకటేశ్వర స్వామికి గో క్షీరం, పసుపు నీళ్లతో అభిషేకం కావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసంశెట్టి సత్యం విచ్చేశారు. తొలుత చెరుకుపల్లి గణేష్‌శర్మ పౌరోహిత్యంలో వాసంశెట్టి సత్యం శ్రీ వెంకటేశ్వరస్వామికి క్షీరాభిషేకాన్ని ప్రారంభించారు. అనంతరం చంద్రశేఖర్, కూటమి నాయకులు స్వామివారిని గోక్షీరం, పసుపు నీళ్లతో అభిషేకించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు గొల్లపల్లి కృష్ణ, పోలిశెట్టి పెదబాబు, నంబుల నాగు, సత్యవాడ శ్రీహరి పంతులు, సంపతి సత్యనారాయణ, మట్టా దుర్గారావు, వి.కుటుంబరావు, పడాల లోవరాజు, కొట్టు సాయిచందు, ఆదిత్య, ఈతా శ్రీను, పాలూరు వీరబాబు, అంపోలు సత్యనారాయణ, చవాకుల సత్తిబాబు, వడ్డి సత్తిబాబు, జగ్గంపూడి బాబులు, తెలుగుదేశం నాయకులు కడియాల రాఘవన్, నారపరెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, కనకాల వెంకటేశ్వర్రావు, చందమామ వాసు, కవల నానాజీ, నాయుడు మాస్టారు, నందూరు ఫణి కుమార్, అల్లం శ్రీను, బిజెపి నాయకులు కేశవ రాఘవేంద్రరావు, తోట కృష్ణ ఇంకా కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమల ప్రసాదం భగవంతుని స్వరూపంగా భక్తులు భావిస్తారు

**- స్వామివారికి ఇంతటి ఘోరమైన అపచారం చేసినవారిని ఎప్పటికీ ఊపేక్షించరాదు - పసుమర్తి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకాన్ని తీవ్రమైన చర్యగా భావిస్తున్నామని బ్రాహ్మణ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం మధ్యాహ్నం శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం అత్యవసరంగా సమావేశమై ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పశుమర్తి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ విషయం తెలిసిన తరువాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారని, అంతేకాకుండా హిందూ విశ్వాసానికి కళంకం తెచ్చి పెట్టే విధంగా ఉందని ఆయన అన్నారు. స్వామివారికి ఇంతటి ఘోరమైన అపచారం చేసిన వారిని ఎప్పటికీ ఊపేక్షించరాదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఇటీవల కాలంలో హిందూ ధార్మిక సంస్థలపై దాడులు మరింతగా పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమని వాటి పట్ల కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసాదములో కల్తీ విషయాన్నీ ప్రకటన చేయడంతో యావత్ ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని, భగవంతుని ప్రతిరూపంగా భక్తులు స్వీకరించే ప్రసాదంలో కూడా ఇటువంటి అపచారాన్ని చేయడం ఏమాత్రం సహించరాని చర్యగా ఆయన స్పష్టం చేశారు. తిరుపతి వంటి పుణ్యక్షేత్రం మన ఆంధ్రప్రదేశ్లో ఉండడం మన అందరి అదృష్టంగా భావిస్తున్నామని, అటువంటి పవిత్రమైన చోట ఇటువంటి కల్తీల పేరుతో జంతు అవశేషాల తాలూకు కొవ్వును మిశ్రమం చేసినట్లు నివేదికలు రావడం పట్ల భక్తులతో పాటు బ్రాహ్మణులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని ఆయన చెప్పారు. నిత్యము ఆరాధన కైంకర్యాలలో నిమగ్నమై ఉన్న బ్రాహ్మణులకు ఈ విషయం విషంతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పలు ఆలయాలలో కూడా శాసనసభ్యులు తనిఖీ చేసిన సమయంలో భగవంతునికి నివేదించే వస్తువులు నాణ్యత లోపాలను గుర్తించడం మరియు వాటినే వినియోగించే అధికారులపై ప్రత్యేక చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఇటువంటి విషయాలలో భగవంతుడు ఏనాడు ఉపేక్షించడని అనేక సందర్భాలలో వాటి ఫలితాలను అనుభవించిన దాఖలాలు చాలా ఉన్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి మర్ల జగన్నాథ శర్మ, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ, కార్యవర్గ సభ్యులు విష్ణుబోట్ల సత్యనారాయణ, చల్లా రామయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆలయాల పవిత్రత కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

**- వాడపల్లి లడ్డూ సంప్రోక్షణ చేస్తాం**

**- ఎమ్మెల్యే బండారు**



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయాల పవిత్రతను కాపాడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం పండితుల ఆధ్వర్యంలో జరిగిన సంప్రోక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు నూనెను వాడటం బాధాకరం అని అన్నారు. భక్తుల మనోభావాలు కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 1940 కాలం నాటి నుంచి తిరుమలలో లడ్డూ ప్రసాదం ఇవ్వడం జరిగిందని ఆనాటి నుండి ఏనాడు అపవిత్రం జరగలేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పాలనలోనే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల పవిత్రత కాపాడటానికి, భక్తుల మనోభావాలు కాపాడటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, యల్లమెల్లి జగన్మోహన్, పల్లికొండ సుధీర్, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ డిసిగా చక్రధర్‌రావు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయ డిప్యూటీ కమిషనర్‌గా నల్లం చక్రధర్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కృష్ణా జిల్లా మోపిదేవి సుబ్రమణ్య స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తూ ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న కిషోర్ కుమార్ ను పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం డిసిగా బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన చక్రధర్‌రావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## నడుపల్లి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



పెరవలి, మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడిపల్లి గ్రామంలో సెప్టెంబర్ 23వ తేదీ సోమవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను గృహ యజమాని అనుమతితో స్వయంగా గోడలకు అతికించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్టూరి వెంకటనారాయణ, బూరుగుపల్లి శ్రీరాములు, సాయిరాం, మద్రి గంగరాజు, జనసేన నాయకులు చిటికెన గణపతి,పార్టీ అధ్యక్షులు పూల సత్తిబాబు, గేదెల అంజిబాబు కూటమి కార్యకర్తలుపాల్గొన్నారు.

# భమిడి సేవలు సమాజానికి ఎంతో అవసరం

### – జెఎన్టీయుకె వి.సి. మురళీకృష్ణ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు వారధి లా బ్రహ్మశ్రీ భమిడి శివ మూర్తి డివిజనల్ పంచాయితీ అధికారి పనిచేసారని రిటైర్మెంట్ అనంతరం కూడా హైకోర్టు అడ్వకేట్ భమిడి లా ఛాంబర్ ద్వారా మరింత విస్తృత సేవలు అందిస్తారని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ అన్నారు. విస్తృత జ్ఞాన సంపద ఉన్న శివమూర్తి క్షణం తీరిక లేకుండా ఉద్యోగస్తుల వినియోగదారుల సేవలందిస్తున్నారని మురళీకృష్ణ చెప్పారు. భమిడి శివమూర్తి దంపతుల షష్ఠి పూర్తి మరియుడివిజనల్ పంచాయితీ అధికారిగా పదవీ విరమణ అభినందన కార్యక్రమం స్థానిక చల్లా ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. పంచాయతీ రాజ్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన భమిడిశివ మూర్తి పదవి విరమణ కార్యక్రమంలో నగర ప్రముఖులతోపాటు వేదపండితులు పాల్గోడం విశేషం. ముఖ్యఅతిథిగా వైస్‌ఛాన్సిలర్ మురళీకృష్ణ మాట్లాడుతూ అందరి అభిమానాన్ని పొందిన భమిడి న్యాయసేవ ద్వారా కూడా సమాజసేవ చేస్తారని చెప్పారు. ఆయన సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. శ్రీబ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణ సంతృప్తినిచ్చేవిధంగా భమిడి శివమూర్తి



భాధ్యతలు నిర్వహించి అందరికి ఆదర్శంగా నిలిచారని అభినందిస్తూ వేదపండితులతో కలిసి వేదాశీస్సులు ఇచ్చారు.

పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ పంచాయతీ అధికారిగా 42 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలను నిర్వహించడంలో ఏనాడు అలసత్వం చూపలేదని శివమూర్తి అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర అభివృద్ధిలో కీలకమైన విభాగమని, వీటి ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అనేక కార్యక్రమాలను ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అందించడంలో ప్రధాన భూమిక వహిస్తుందని చెప్పారు ఇటీవల పంచాయితీరాజ్ శాఖ మాత్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఒకేరోజు రాష్ట్రమంతా 13వేల గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా ప్రపంచ ప్రపంచవ్యాప్తంగా కొత్త రికార్డ్ సృష్టించారని ఈ మేరకు అంతర్జాతీయ అవార్డును సంబంధిత ప్రతినిధులు పవన్ కళ్యాణ్ కు అందజేసి అభినందన తెలియజేశారని శివమూర్తి గుర్తు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ కొత్త ఉత్సాహాన్ని పొందిందన్నారు. స్నేహితులు, బంధువులు, ఉద్యోగులు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖకు మూర్తి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ తర్వాత శేషజీవితం ఆయురారోగ్యాలతో గడపాలని అకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథి కన్స్యూమర్ కమిషన్ చైర్మన్, జడ్జి చెరుకూరి రఘుపతి వసంత కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవీ విరమణ సహజమేనని, పంచాయతీరాజ్ శాఖలో 42 సంవత్సరాలు ఉద్యోగులతో స్నేహంగా ఉంటూ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. శ్రీబ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ముఖ్య సలహాదారులు నాగమహాసయ, యల్లాప్రగడ పద్మనాభస్వామి, గౌరవాధ్యక్షులు గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, మర్ల జగన్నాధశర్మ, కోశాధికారి కప్పగంతుల సాయిరామ్, డా.పరశురామ్‌తోపాటు అధిక సంఖ్యలో మిత్రులు, అభిమానులు, డిపార్టుమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు, చిన్నారులచే సోమవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమంలో భాగంగా బ్రౌన్ పేట టు సెక్టార్ పరిధిలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అహనా ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రతతో రోగాలకు దూరంగా ఉండవచ్చునని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిల్వ నీటిని ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని, వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండి అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని నినాదాలిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్ వైజర్ మంగ, కార్యకర్తలు ఎంవి శ్రీలక్ష్మి, ఏ శ్యామలదేవి, శ్యామల కుమారి, స్థానిక మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులను ఎన్నుకోండి

### – రాజకీయ పార్టీలు జోక్యం లేకుండా గిరిజనులకు ఎన్నుకొనే స్వేచ్ఛ కల్పించాలి

### – గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ ప్రాంతాల్లో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 8 వరకు పీసా గ్రామసభలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో జరిగే పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులను చైర్మన్‌గా ఎన్నుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు కోరారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 8 మధ్య జరుగుతున్న పీసా గ్రామసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఉండకూడదని, ఆ గ్రామంలో ఆదివాసీలు ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, రాజకీయ పార్టీల జోక్యం లేకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామ సభ జరుగు గ్రామంలో మూడు వంతుల హాజరు కచ్చితంగా ఉండాలని, మొక్కుబడి గ్రామసభలు నిర్వహించడం తగదన్నారు. ఈ గ్రామ సభ యొక్క ప్రాధాన్యత గ్రామంలో వివరించాలని, చదువుకున్నటువంటి యువత ఎక్కువ మంది పాల్గొనాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు, హక్కులు, జీవోలు రక్షింపబడాలి అంటే పీసా గ్రామ సభ తీర్మానం చాలా ముఖ్యమని, పంచాయతీ తీర్మానం కన్నా విలువైనదని పేర్కొన్నారు. పీసా కమిటీ తీర్మానం, ప్రాధాన్యత కలిగిన ఎన్నికలో ఆదివాసిలందరూ పాల్గొని రాజకీయాలకతీతంగా హక్కుల కోసంపోరాడే వ్యక్తులను, చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తులను అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. లేకుంటే గిరిజనులకు, ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

## భా.జ.పా. సభ్యత్వం స్వీకరించిన పండిత కానుగోవి



**కాకినాడ సెప్టెంబర్ 23** ఉత్తరాది మఠ చీఫ్ ఎస్టేట్ ఆఫీసర్ మరియు సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గత కొద్ది రోజులుగా బిజెపి సీనియర్ నాయకులు పార్టీలోకి రావలసిందిగా ఆహ్వానిస్తూ ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా హిందూ ధర్మాన్ని ఆచరించడంలో నిలువెత్తు నిదర్శనం పండిత కానుగోవి. దైవారాధన, గురు ఆరాధనతో పాటు సామాజిక సేవా ఆరాధన కూడా ఆయన అధిక ప్రాధాన్యత ఇస్తారు. భాజపా ని బలోపేతం చెయ్యటం కోసం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచంద్రరావు సమాజంలోని ప్రముఖులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని మీకున్న గౌరవం, విలువలతో కూడిన మీ జీవన విధానం, మీ పాండిత్యం, దేశానికి ఏదైన చెయ్యాలన్న మీ తపనకు సరైన వేదక అని దామోజీపురపు రాధాకృష్ణల చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖుల సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కోస్తా జిల్లాల ద్వైత మత ప్రచారకునిగా విశేషమైన కృషి చేస్తున్నారు. తెలుగు మధ్వ మహా పరిషత్ సంచాలకులుగా నిరంతరము ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నారు. గత 26 సంవత్సరాలుగా సుధా పండితులుగా వేలకొద్దీ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేయడమే కాక ప్రజలలో భగవంతుని పట్ల అకుంఠిత దీక్షవైపుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారు. భారతీయ జనతా పార్టీలో సభ్యునిగా బాధ్యతలు స్వీకరించడం తెలుగు రాష్ట్రాలలో సభ్యత నమోదు కార్యక్రమ సమయములో శుభ సూచికంగానూ సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశం గాను పలువురు ప్రస్తావిస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఆయన శిష్యులు సభ్యులుగా చేరడానికి సమ్మతిని ప్రకటించడం ఆనందదాయకం. గో సంరక్షణలో నిరంతరం ప్రత్యేక దృష్టి సారించడమే కాక అనేక సందర్భాలలో ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డగించి వాటిని రక్షించిన ధాఖలాలు అనేకం. ఇటీవల ముంబాయి నగరంలో గో మహిమ పై చేసిన ప్రవచనం స్వామీజీలతో పాటు వేలాదిమంది పండితులను మరియు సామాన్యులను ఆకట్టుకుంది. ఉత్తరాది మఠాధితులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆలోచనకు మరియు ఆశయాలకు అంకితమై నిరంతరం పనిచేసే వ్యక్తిగా పలువురు కొనియాడుతూ ఉంటారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి సత్సంబంధాలు కలిగిన పండిత కానుగోవి ప్రవచనాలు ఆన్‌లైన్లోనూ మరియు ప్రత్యక్షంగాను ప్రతిరోజు జరుగుతూ ఉంటాయి. అనేక సందర్భంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలు భారతీయ జనతా పార్టీ ఆశయాలను వారి ప్రవచనాలలోనూ, ప్రసంగాలలోనూ, సందేశాలలోనూ, అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉండటం గొప్ప విషయం. పండిత కానుగోవి సంస్కృతము, తెలుగు, కన్నడము, మరాఠీ, హిందీ, భాషలో అనర్గళంగా మాట్లాడగలరు అదేవిధంగా ఇంగ్లీషు తమిళము ఒరియా భాషలను అవగాహన చేసుకోగలరు. ఇటువంటి ధార్మిక దృష్టి కలిగిన వ్యక్తులు భారతీయ జనతా పార్టీలోకి రావడం తెలుగు రాష్ట్రాలలో పార్టీకి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందనడంలో అతిశయోక్తి లేదు.

## ఘనంగా జనసేన నాయకుడు పోపోప్పు నాగేశ్వరావు జన్మదిన వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గ జనసేన నాయకుడు పోప్పోప్పు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు సెప్టెంబర్ 23వ తేదీ సోమవారం జనసైనికుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. పోప్పోప్పు నాగేశ్వరరావు స్వగ్రామమైన తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో సత్య రాజధాని కాటా వద్ద జనసైనికుల సమక్షంలో పోప్పోప్పు నాగేశ్వరరావుచే కేకును కట్ చేయించి బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోప్పోప్పు ముని, పిండి సూరిబాబు, గటికొప్పు గంగాధర్ కుమార్, ఓసూరి నాగేశ్వరరావు, పంతం ఏసు, వాడపాటి గణేష్, కర్రీ చిన్న, పోప్పోప్పు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

### – ప్రజారోగ్యం ప్రభుత్వ లక్ష్యం

### – ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత తెలుస్తోంది రాష్ట్ర ప్రభుత్వం



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలులో స్వచ్ఛత హీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన స్వయంగా పరిశీలించిన మంత్రి దుర్గేష్ ప్రత్యక్షంగా వైద్యులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్య రక్షణ కోసం నిడదవోలులో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నిడదవోలు నియోజకవర్గ ప్రజల రుగ్మతలను, ఇతరత్రా వైద్య సమస్యలను నయం చేసేందుకు స్థానిక డాక్టర్లే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వివిధ విభాగాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వచ్చారని మంత్రి తెలిపారు. స్వచ్ఛతాహి సేవా -2024లో పాల్గొన్న ఆరోగ్య సిబ్బందికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజల ప్రాణాలు రక్షించే క్రమంలో వైద్యుల సేవలను, సేవానిరతిని మంత్రి కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచు కోవాలని కోరారు. దేశాన్ని ఆరోగ్యవంతంగా తయారుచేసుకు నేందుకు, రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నిడదవోలు పీహెచ్ సీ డా. పద్మశ్రీ, సూపరింటెండెంట్ ఆలీ, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధికి రెక్కలు

### – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజా పాలన సాగితోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. జగన్నాధపురం ఎన్టీఆర్ నగర్ నందు సోమవారం ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండబాబు హాజరయ్యారు.




ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జరిగిన వంద రోజుల్లో ఏం జరిగిందో జరుగుతుందో ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం ఉందని, గత వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వకం వల్ల రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం అయిపోయాయని, వాటన్నిటిని గాడిలో పెడుతూ కూటమి ప్రభుత్వం అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని గాడిలో పెడుతుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేసిన మొట్టమొదటి పని పెంచి ఇస్తానన్న పెన్షన్ 3000 రూపాయల నుండి 4000 రూపాయలకి పెంచి ఏ నెల నుంచి అయితే ఇస్తాను అన్నారో ఆ మూడు నెలలు కలిపి మొత్తం 7000 రూపాయలు అందించారని, గత ప్రభుత్వం మీ ఆస్తిపై హక్కులను హరిస్తూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చిందని, తద్వారా ఆస్తి హక్కు పత్రాలను ప్రభుత్వ స్వాధీనంలో ఉంచుకుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ఆస్తి హక్కులకు భంగం కలగకుండా యధావిధిగా కొనసాగించేలా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసిందని, నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందని, పేద వాడికి ఐదు రూపాయలకే మంచి భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని, ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మనోహర్, సెక్రటరీ ఏసుబాబు, ఎమ్మార్వో జితేంద్ర, టిపిఆర్‌వో శైలజ, హౌసింగ్ & స్మార్ట్ సిటీ అధికారులు ఎలక్ట్రికల్ ఏఈ చక్రపాణి, నాయకులు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, ఎస్.కె. రహీమ్, గౌరుసు దుర్గారావు, మల్లాడి జాన్ వేస్లీ, ఆరదాడి శివ, అంగాడి దుర్గారావు, మల్లాడి చిన్నా, కొనాడ ప్రకాష్, చింతపిల్లి తాతారావు, చొక్కా గిరి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో గుండెపోటుతో మరణించిన కానూరు యువకుడు


చిలుకూరి శ్రీ రాఘవ దొర

**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన చిలుకూరి శ్రీరాఘవ దొర అను 24 సంవత్సరాల వ్యక్తి అమెరికాలో అకాల మరణం చెందటంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈయన హార్ట్ ఎటాక్‌తో మరణించినట్లు అక్కడ అధికారులు ధ్రువీకరించారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. టెక్సాస్ స్టేట్ డల్లాస్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఉద్యోగ అన్వేషణలో ఉంటూ అక్కడ నివసిస్తున్నటువంటి ఈ రాఘవ దొర కుటుంబం కానూరు గ్రామంలో నివాసం ఉంటుంది. ఈయన చివటం గ్రామం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిలుకూరి వీరరాఘవలు మనవడు. నడుపల్లి మాజీ సర్పంచ్ ఈడుపుగంటి దొరయ్య (వల్లభరావు) మనవడు అయిన రాఘవదొర మృతదేహం సెప్టెంబర్ 24వ తేదీమంగళవారం నాడు ఉదయం ఏడు గంటలకు కానూరులోని స్వగృహమునకు బాడీ వస్తుంది అని బంధువులు తెలియజేశారు.

## క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

### – మరమ్మత్తు పనులను చేపట్టి పూర్తి చేయాలి– కలెక్టర్ పి.ప్రశాంతి



**సీతానగరం, మేజర్ న్యూస్ :** క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల్లో సామర్థ్య పెంపు నేపథ్యంలో క్రీడా వికాస కేంద్రాల అవస్యకత గుర్తించి, తక్షణ మరమ్మత్తు పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక సీతానగరంలోని క్రీడా వికాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ వర్షం వల్ల దెబ్బతిన్న క్రీడా వికాస్ కేంద్రంలోని పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి మరమత్తు పనులను ప్రాధాన్యతతో కూడి చేపట్టాల్సి ఉందన్నారు. క్రీడా వికాస కేంద్రం వేదికగా జరుగుతున్న పనుల వివరాలను, మరమ్మత్తు పనుల వివరాలను కలెక్టర్ ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. మరమ్మత్తు పనుల విషయంలో అంచనాలు సిద్ధం చేసుకుని, వాటిని నిర్ధిష్ట సమయంలోగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్.బి.వి. రెడ్డి, జిల్లా క్రీడా సాధికారికత అధికారి డి.వి.వి. శేషగిరి, ఆర్ అండ్ బి అధికారులు, సీతానగరంతహసిల్దార్,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో పరిష్కారం చూపాలి

### – 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ', 'డయల్ యువర్ కమిషనర్' నిర్వహించిన కమిషనర్ భావన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కమిషనర్ భావన నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి పలువురు ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ భావన వినతులు స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్ కు 11 మంది వివిధ సమస్యలపై ఫోన్లు చేశారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలోను పలువురు వివిధ సమస్యలపై వినతులు అందజేశారు. వాటిలో ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, యూపీఏ, రెవెన్యూ విభాగానికి సంబంధించిన వినతులు ప్రజల నుంచి అందాయి. వాటిని స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు . ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
మంగళవారం, 24 సెప్టెంబర్ 2024


## బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.శేఖర్ అన్నారు. సోమవారం ఆయన స్థానికులు విలేకరులతో మాట్లాడుతూ బాలలతో వ్యాపార సంస్థలలో పనికి పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని, ఏలేశ్వరం కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న నాలుగు మండలాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యాపార సంస్థ కచ్చితంగా లేబర్ లైసెన్స్ ఉండాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, రోజు వారి కూలీలు, పళ్ళ దుకాణదారులు తమ పేర్లను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో నమోదు చేయించుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు లబ్ధి పొందవచ్చు అని ఆయన తెలిపారు. అదేవిధంగా కొత్తగా ప్రారంభిస్తున్న భవన సముదాయాలు నిర్మిస్తున్నట్లయితే తప్పకుండా ఒక శాతం లేబర్ సెస్ యజమానులు కట్టాలని తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలను వివరిస్తూ 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో సెప్టెంబర్ 23వ తేదీ సోమవారం ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు గురించి వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని కూటమి నాయకులు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించారు ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను గృహ యజమాని అనుమతితో స్వయంగా గోడలకు అతికించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గండేపల్లి హనుమంతరావు (మునలయ్య) కనికినీడి ప్రసాద్, చిన్నంశెట్టి శ్రీను, తాడి పవన్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజన్-2047 మండల స్థాయి డాక్యుమెంటేషన్ అందచేయ్యాలి

**- గ్రామ స్థాయిలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించాలి**
**- క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టాలి**
**- వందరోజులు మన ప్రభుత్వం పురోగతిపై సమీక్ష**
**- ఉపాధి హామీ కింద మెటీరియల్ కాంపోనెంట్, పనిదినాలు పని సమీక్ష నిర్వహిస్తాం**
**- కలెక్టర్ పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శాఖల వారీగా నిర్దేశించిన వంద రోజులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం లక్ష్యాల పురోగతి తో పాటుగా, రానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుపై సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వందరోజుల పురోగతిపై కలెక్టర్ జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో సాధించాల్సిన లక్ష్యాలను సమీక్షించారు. వ్యవసాయ శాఖ పొలంబడి, ప్రి అండ్ పోస్టు విధానంలో హార్టికల్చర్, ఏపిఎమ్ఐపి లో క్రాప్ పెరుగుదల, సెరికల్చర్ సాగు విస్తీర్ణం, పశుసంవర్ధక గోకులం యూనిట్స్, మత్స్య - నాణ్యమైన చేప విత్తనాలు, అగ్రికల్చర్ మార్కెటింగ్, మానవ వనరులు, మునిసిపల్ పరిపాలన, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు తదితర శాఖల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. న్యూట్రీ గార్డెన్ కింద 600 స్కూలు నందు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడి బయట పిల్లలు నూరు శాతం ఎన్ రోల్ మెంటు అయ్యేలా మండల స్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద 97 శాతం మంది విద్యార్థులకు ఆహారం




అందిస్తున్నట్లు డీఈవో వివరణ ఇవ్వడం జరిగింది.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మరింత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో మూడు నియోజక వర్గాలలో జాబ్ మేళా నిర్వహించారని, మిగిలిన నాలుగు నియోజక వర్గాలలో జాబ్ మేళా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణం తదితర పనులకి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అయితే ఆమేరకు పురోగతి సాధించకపోవడం పై ఎంపిడిఓ లు వివరణ ఇవ్వాలన్నారు. మండలస్థాయి లో ఎంపిడిఓ లో పంపే ప్రతిపాదనల్లో రహదారులు, డ్రెయిన్స్ సంయుక్తంగా నిర్మాణం చేపట్టేలా ఉండాలని స్పష్టం చేశారు. సంక్షేమ శాఖల పురోగతిపై వసతి గృహాల నిర్వహణ, చేపట్టవలసిన కార్యక్రమాలు పై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ నిర్మాణాల పనులు పురోగతి ఎంపిడిఓ లు, స్థానిక జిల్లా గ్రామీణాభివృద్ధి సిబ్బంది ద్వారా పర్యవేక్షణ అవసరం అన్నారు. మండల ప్రత్యేక అధికారి ప్రతీ శనివారం హౌసింగ్ డే నిర్వహించి, క్షేత్ర స్థాయిలో కాలనీలు సందర్శన, పనుల పురోగతి ని పర్యవేక్షణా చేపట్టాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ పరంగా కుల ధ్రువపత్రాలు జారీ చేయడంలో సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, ఆమోదించినవి, తిరస్కరించిన వాటిని చెయ్యాల్సి ఉందన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా 38.40 లక్షల పనిదినాలకు గాను 33.38 లక్షలు (87 శాతం) సాధించడం జరిగిందన్నారు. సీతానగరం, రంగంపేట, కోరుకొండ పని దినాలు గుర్తింపు పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలలో 50 శాతం కంటే తక్కువ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. ఈ వారంలో నిర్దేశించిన లక్ష్యాలలో ఇంకా 28, 429 పని దినాల లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, సెప్టెంబరు 30 నాటికి పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, ఇతర ప్రభుత్వ శాఖల పరంగా ఆయా గ్రామాల్లో ప్రతిపాదించిన తీర్మానాన్ని, పనులు వారీగా యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి లో సమీక్షా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం అనుభవజ్ఞులు, మేధావుల, ప్రజలని డిజిటల్ ప్లాట్ ఫారం పై ఏకీకృతం చెయ్యాల్సి ఉంటుందన్నారు. 27 నుంచి 29 వరకూ మానవ వనరులు పై అసవహ ధృక్పథం విధానంలో చర్చలు జరపాలి, పబ్లికేషన్ మండల డాక్యుమెంట్, విజన్ 2047 నేపధ్యంలో ప్రతి ఒక్క అంశాన్ని ప్రజలకి తెలియ చెయ్యాలి, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆయా సమావేశాలు నిర్వహించాలన్నారు. రెవిన్యూ అంశాలపై సమీక్ష చేస్తూ, వన్ టైమ్ సెటిల్‌మెంట్, ఎల్‌పిఎం, మ్యుటేషన్, రీ సర్వే తదితర అంశాలపై సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి సగటు కంటే తక్కువ సమయంలో దరఖాస్తులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ప్రజల పాలిట దేవుళ్ళు

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులకు సఫాయి సురక్ష కార్యక్రమం కింద ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం ఉదయం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సఫాయి సురక్ష కింద నియోజకవర్గంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు పక్షం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పరిశుద్ధ కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇచ్చే సఫాయి సురక్ష కార్యక్రమం సోమవారం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పరిశుద్ధ కార్మికులతో పాటు భవన నిర్మాణ కార్మికులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీలు మానవహారాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా మునిసిపాలిటీ సిబ్బందికి మాత్రమే అందజేయాలని బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం మలవిసర్జన చేయడం వంటి కార్యక్రమాలు చేయకూడదని సూచించారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖర్ ఎంపీడీవో సెట్ రాజ్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్, కంచుమర్తి బాబురావు నందూరి ఫణి కుమార్, ప్రజాప్రతినిధులు అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనకి పెద్ద ఎత్తున అర్జీలు అందచేసిన ప్రజలు

**- అర్జీలు పరిష్కారం కోసం అధికారులు జవాబుదారీతనం కలిగి ఉండాలి- కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పెద్ద ఎత్తున ప్రజలు అర్జీలను సమర్పించారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, దిశా డిఎస్పి వి.వెంకటేశ్వర్లు, ఆర్‌డి టూరిజం వి.స్వామి నాయుడు, డ్వామా పీడీ ఆర్.శ్రీరాములు నాయుడు, ఇతర అధికా రులు పాలొన్నారు. అర్జీలు సుమారు 450కి పైగా ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్జీలను ఇచ్చేవారు స్థానిక డివిజన్, మండల స్థాయి అధికారులకు సంబంధిత అర్జీలను అందజేయాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించి అర్జిలను ఆన్లైన్లో నమోదు చేయడం ద్వారా పారదర్శ కంగా, జవాబుదారీ తనంతో కూడి పరిష్కారం చేయడం జరుగుతు దన్నారు. విజన్ 2047 నేపథ్యంలో ప్రజల నుంచి సూచనలు, సలహాలు జరుగుతోందని తెలిపారు.

## రాష్ట్ర క్రీడలకు "ప్రగతి" విద్యార్థులు ఎంపిక



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో ఆదివారం జరిగిన జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మరియు యోగా పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగం నుండి వెంకట్ నగర్ లో ఉన్న ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర జిల్లా పోటీలకు ఎంపికయ్యారని విద్యాసంస్థల చైర్మన్ ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడా పరిజ్ఞానం పెంపొందించేందుకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటామని, దీనివల్ల విద్యార్థులకు మానసిక శారీరక ధృడత్వంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. వచ్చేనెల నాలుగు నుండి మూడు రోజులపాటు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో జరగనున్న రాష్ట్రస్థాయి అథలిటిక్స్ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని అదేవిధంగా జిల్లాస్థాయి యోగా పోటీలకు ఐదు మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. వీరికి శిక్షణ ఇవ్వడంలో పి ఈ టి మరియు యోగా టీచర్ల కృషిని అభినందిస్తూ మరింతగా ప్రగతి విద్యార్థులు క్రీడలలో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. అథ్లెటిక్స్ విభాగంలో ఏ.జాహ్నవి రిషిత మరియు వి.జోత్స్నా సుభాషిని, జావలిన్ త్రో లో బి.హేమ శ్రీ చౌదరి మరియు జి.శృతి లు ఎంపికయ్యారన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని చెప్పారు. యోగా పోటీలలో జిల్లాస్థాయికి ఎంపికైన వి.భవిత, జె.హేమశ్రీ, జి.అశ్విని, ఎస్.ఎస్.వి.వి.ఎస్. ఈశ్వర్, టి.జస్వంత్ లు ఎంపికయ్యారన్నారు. క్రీడా పోటీలకు ఎంపికై న క్రీడాకారులను ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.హిమబిందు, ఎన్.శ్వేతా బిందు, ప్రిన్సిపాల్ ఆర్.వి.వి.ఎస్. లక్ష్మి, పిఈటి మరియు యోగ టీచర్లు సిహెచ్ రాజు, పి.సూర్యప్రసాద్, సూర్యకళ, వై.శ్రీనివాసరావు అభినందించినవారిలో ఉన్నారు.

## మన ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- ఏజెన్సీలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే శిరీష దేవి**
**- మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు**
**- అమీనాబాద్ పంచాయతీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మన ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు అన్నారు. మండలం లోనిమారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. 100రోజులు ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మంచిని ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగింది. పింఛన్ 4000కు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు,ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు,ఉద్యోగులకు,పెన్షనర్లకు ఒకటో తారీఖు నే జీతాలు చెల్లింపు తదితర అంశాలను కూటమి నాయకులు, అధికారులు ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వకరపత్రాలను ప్రజలకు అందజేశారు. అలానే నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.అందుకే ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం జరుగుతుందన్నారు. అలానే అమీనాబాద్ పంచాయతీ వనక రాయి గ్రామంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు గణజాల తాతారావ్, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, రెడ్డి శ్రీను, సుంకర సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది గణపతి, చెక్క రమేష్, బూత్ ఇన్చార్జి కొచ్చా కాసులమ్మ, ఉర్లాకులపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి మల్లిరెడ్డి, వడుగుల నాగరాజు, కించి వెంకటరెడ్డి, దౌనూరి రమణ,మాజీ సర్పంచ్ కోసూరి గంగ, కోన అప్పలకొండ, కోసూరి మణి, కోసూరి భారతి, సచివాలయం ఉద్యోగి కె.సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో 90 వినతులు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, ఐటీడిఎ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట. సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఈ వారం వివిధ సమస్యలపై 90 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం చింతలపూడి పంచాయతీలోని కన్నేరు కాలువపై వంతెన పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా చింతకొయ్య జంక్షన్ నుండి కొత్తూరు గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని చింతలపూడి పంచాయతీ సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, పల్లాల మంగిరెడ్డి, కత్తుల సుగ్గి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఆకూరు గ్రామంలోని సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, స్కూల్ భవనమునకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేయించాలని, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, బాత్రూం ఏర్పాటు చేయాలని ఆకూరు గ్రామానికి చెందిన పల్లాల మాధవరెడ్డి, సోయం గంగన్నదొర దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీలోని దెబ్బవలస గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయం తీసుకుంటున్న మూడు కుటుంబాలకు సంబంధించిన సుమారు 20 ఎకరాలకు పట్టాలు మంజూరు చేయాలని నెల్లూరి రామిరెడ్డి, ముర్ల రామిరెడ్డి, నెల్లూరి సుధా దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం కానీవాడు పంచాయతీలోని పెద్దలోవ వీధి గ్రామంలో 3500 రబ్బరు మొక్కలకు రబ్బర్ పాలు ప్రాసెసింగ్ చేసుకొనుటకు ప్రాసెసింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని పి.తమ్మిరెడ్డి, పి.బాలు రెడ్డి, పి.మంగిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలంలోని కొత్తూరు గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని, కొత్తూరు నుండి బొడ్డగుంట వరకు నాలుగు కిలోమీటర్లకు రహదారి ఏర్పాటు చేయాలని కుండ్ల దేవి రెడ్డి, రేవుల బొర్రం రెడ్డి, కత్తుల శ్రీరామ్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రడు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ బాబురావు, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, వెలుగు ఏపిడి ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ ఇందిరా, డియల్‌డిఓ కె.కోటేశ్వరరావు, పిహెచ్ఓ చిట్టిబాబు, పిఎఓ యల్.రాంబాబు, ఏడిఏ సి.హెచ్.కె.వి. చౌదరి, ఎంపిహెచ్ఓ పీటర్, ఎఫ్డిఓ బాలాజీ, సూపండెంట్ బి.కిషోర్, ఏటిడబ్ల్యుఓ రామ తులసి, ఈవోపీఆర్ అండ్ ఆర్‌డి జాన్ విల్టన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, ఎం.డి. యూసఫ్, రవికుమార్, సుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, ఏఎంఓ సి.శ్రీహరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్ర బాబు, మల్లికార్జునరావు, స్వామి, లీగల్ సెల్ న్యాయవాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులను సత్కరించిన తెలుగుదేశం నాయకులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దంపతులను మారేడుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అధికారిక కార్యక్రమం ఇది మంచి ప్రభుత్వం భాగంగా మారేడుమిల్లి మండలం సున్నంపాడు గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారేడుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ఈ వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులే కాకుండా ఎమ్మెల్యే శిరీష దేవి కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఎంతో మంచి పనులు ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలకు లక్షలాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం, ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమంది నివాస స్థలాలు కూలడంతో వారి ఇబ్బంది పడుతున్న కొన్ని కుటుంబాలకు చేసిన మంచి పనులను, కొంతమంది ఆర్థిక పరిస్థితులు బాగోలేక వైద్యం పొందుతున్న వారికి వారు చేసిన ఆర్థిక సహాయాన్ని గుర్తు చేసుకుని అభినందించారు. అతి ముఖ్యమైన అంశం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా మరణిస్తే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండి మృతి దేహాలను తరలిస్తున్న అంశం ఎంతో సాహసోపేతమైన దని సమావేశంలో నాయకులు గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి గారిపై ప్రశంసలు కురిపిస్తూ వారి అభిమానాన్ని చాటుకుని పెద్ద గజమాలతో సత్కరిం చడం జరిగింది. ఇటువంటి సేవలు చేస్తూ తక్కువ సమయంలోనే నియోజకవర్గ ప్రజలపై మంచి మన్ననలు పొందారని, ఇదే విధంగా ఎమ్మెల్యే శిరీష దేవి గారు వారి భర్త విజయ్ భాస్కర్ గారు నియోజకవర్గ ప్రజలకు నిత్యం ఇలాగే మంచి పనులు చేస్తూ ఉండాలని ఎమ్మెల్యే దంపతులను కొనియాడారుఎమ్మెల్యే శిరీష దేవి గారిని సత్కరించిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్లో ఉపాధ్యక్షులు షేక్ బషీర్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాన్, ఆదివాసీ నాయకులు గొర్లె నారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు దూడ సువర్ణకుమార్, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దూడ ప్రణీత్, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బలరాం, సందీప్ లు ఉన్నారు.

## ఇది పేదల ప్రభుత్వం, మంచి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే రాజప్ప.**




పెద్దాపురం, రూరల్ఎ మేజర్‌న్యూస్ : సంక్షేమం, అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన సాగిందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్థానిక ముప్పన రామారావు కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ సంక్షోంభంలోను సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజులలోనే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలచేత కూటమి ప్రభుత్వం అనిపించుకుం టుందని, దానిలో భాగంగానే పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటిన్‌లు ఏర్పాటు చేయడం, మెగా డిఎస్సికి నోటిఫికేషన్ ఇవ్వడం, ఒకేసారి ఫించను రూ.4వేలు పెంచిన ఘనత (వికలాంగులకు రూ.6వేలు), ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్థులకు భద్రత కల్పించడం, ప్రతీ నెల 1వ తేదిన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేయడం, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పురపాలక సంఘాభివృద్ధికి కృషి చేస్తానని రాజప్ప తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, కూటమి నాయకులు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, బిజెపి, జనసేన నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, ఉమా పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 10 అర్జీలు




పెద్దాపురం, **మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 10 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు.

ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులకు సూచించారు. వీటిలో పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు మందులు ఇచ్చే చోట ఎంతో మంది నిరక్షరాశ్యులు, వృద్ధులు, మహిళలకు మందులు ఎలా వేసుకోవాలో తెలిపే విధానం ఏర్పాటు చేయాలని, మహిళలకు ఇంజక్షన్ చేసే చోట మరుగు ఏర్పాచాలని కోరారని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజనల్ సర్వేయర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజప్పను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్‌పి



పెద్దాపురం, రూరలం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన డి.శ్రీహరిరాజు సోమవారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్పను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీ లలో భాగంగా శ్రీహరిరాజు పెద్దాపురం డిఎస్పిగా నియమితులయ్యారు.

## దేవాదాయ శాఖ డిసిల బదిలీలు





కాకినాడ, మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖలో పలువురు డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు వెలుపడ్డాయి. కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న మేడేపల్లి విజయరాజును కర్నూలు జిల్లా ఉరవకొండ శ్రీ నరసింహ ఎర్రన్న దేవస్థానం ఈఓ, డిసిగా నియమించారు. గతంలో కాకినాడ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ గా, అన్నవరం డిప్యూటీ ఈఓగా పనిచేసి ప్రస్తుతం శ్రీకాకుళం అరసవిల్లి దేవస్థానం ఈఓ, డిప్యూటీ కమిషన్ గా ఉన్న డి.ఎల్.వి. రమేష్ బాబును కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు. కృష్ణా జిల్లా మోపిదేవి సుబ్రమణ్యస్వామి దేవస్థానం ఈఓ, డిప్యూటీ కమిషనర్ గా ఉన్న చక్రధరరావును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి దేవస్థానం ఈఓగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న కిషోర్ కుమార్ ను పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం ఈఓ గా బదిలీ చేశారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలి

**- బ్లాక్ డే ఆందోళనలో కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్**
**- ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులను భర్తీ చేయాలని నినాదాలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే ఆందోళన నిర్వహించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంటులో 2020 సెప్టెంబర్ 22న ప్రవేశపెట్టిన చీకటి రోజు సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, రైతుల పంటలకు మద్దతుధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ 40 కోట్ల మంది కార్మికవర్గానికి సంబంధించిన ఒక్క డిమాండ్ను కూడా మోడీ ప్రభుత్వం గత 10ఏళ్లలో పరిష్కరించలేదని, ఉన్న హక్కులను కూడా తొలగిస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మికులను నయా బానిసలుగా బిజెపి మోడీ ప్రభుత్వం మారుస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాల వలన నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతుంటే, మరోపక్క పరిశ్రమలలో కార్మికుల




వేతనాలు కుదించడం, ఉద్యోగాలనుండి తొలగించడం పెరిగిపోయాయని తెలిపారు. ప్రతీ సంవత్సరం డిగ్రీ పట్టా పుచ్చుకుని లక్షల మంది విద్యార్థులు లేబర్ మార్కెట్లోకి వస్తుంటే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిసినెస్ పేరుతో పరిశ్రమల మూసివేతలు, లే ఆఫ్ లు సులభతరం చేయడంతో భారతదేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరగడానికి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమన్నారు. పెట్టుబడులను ఆకర్షించాలనే పేరుతో పరిశ్రమల భద్రతా తనిఖీలను నిలుపుదల చేయడంతో నాణ్యతలేని యాంత్రపరికరాలపై కార్మికులతో పనిచేయించడంవల్ల పారిశ్రామిక ప్రమాదాలు దేశం నలుమూలలా పెరిగిపోయి వేలాది మంది కార్మికుల ప్రాణాలు కోల్పోతూ, అంగవైకల్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ దిగజారిందని, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిందని, ప్రజలపై విధించే భారీగా పన్నులు పెంచింది మోడీ హాయంలోనేనని గుర్తుచేశారు. ప్రతీ రోజు దేశంలో 80 మంది రైతులు వ్యవసాయంకోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ తెలుపుతున్నా, మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేట్లకు దొంగచాటుగా అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఉచిత విద్యుత్ కి మంగళం పాడేందుకు స్మార్ట్ మీటర్లను పంపుసెట్లకు బిగిస్తూ విద్యుత్ చార్జీలను పెంచడానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం బీజేపీ కుట్రలకు సహకరిస్తూ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మాలకా రమణ, నగర కో కన్వీనర్ పలివేల వీరబాబు, రూరల్ కన్వీనర్ రాజా, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, మెడికల్ రిఫ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, నాయకులు అప్పారావు, నగర అధ్యక్ష, కార్యదర్సులు స్వామి, వర్మ, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్సులు కెవి.రామయ్య, ఎన్. అనీల్, ఐఎఫ్టియు నాయకులు కే.నరసింహ కాకినాడ నగర నాయకులు శ్రీపాదం సత్తిబాబు, కాకినాడ నగర నాయకులు రాజేష్, రామకృష్ణ, రాఘవ, నోవహు, హర్ష, నాగేశ్వరరావు, ఐసీసీటియు నాయకులు నరసరాజు, ఐ.ఎన్.టి.యు.సి కాకినాడ నగర రూరల్ కార్యదర్శి కే.వీరబాబు, ఉపాధ్యక్షులు వి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించిన జి.మేడపాడు విద్యార్థులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి.మేడపాడు విద్యార్థినీ విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీలలో ఎంపికయి, నియోజకవర్గ స్థాయికి పాల్గొనేందుకు అర్హత సాధించారు. బాయ్స్ వాలీబాల్‌లో వినయ్ కుమార్, మనోజ్ సీనియర్ విభాగము నుండి, జూనియర్ విభాగము నుండి వినయ్, విశ్వం, కబడ్డీ జూనియర్ విభాగం నుంచి చక్రధర్, చెస్ సీనియర్ విభాగం నుంచి గణేశు ఎంపికైనారు. అదేవిధంగా బాలికల నుండి కబాడీ సీనియర్లు, గుణ మరియు ప్రసన్న జూనియర్ విభాగం నుండి సురేఖ, ఫాతిమా, మౌని, వాలీబాల్ సీనియర్ విభాగం నుండి శ్రీదేవి, వాలీబాల్ జూనియర్ విభాగం నుండి అస్మిత మరియు శ్రీదేవి లు ఎంపికైనారు. ఎంపికైన బాలబాలికలను గ్రామ పెద్దలు పాలకుర్తి శ్రీను బాబు, జానా శ్రీను, జానా వెంకట్రావు, పాలకుర్తి రవిబాబు, తెమ్మనబోయిన రామచంద్రరావు, యూత్ సభ్యులు సుధాకర్ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి పురుషోత్తం, వైస్ చైర్మన్ ఇంత కుమారి మరియు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండవులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, యార్లగడ్డ బంగారాజు అభినందనలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛత హీ సేవలో ప్రత్యేక గుర్తింపు




**భీమడోలు, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య పరిరక్షణలో కీలకపాత్ర వహించే పారిశుద్ధ్య కార్మికులకు ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, భీమడోలు మండల ప్రత్యేక అధికారి, బిసి కార్పొరేషన్ జిల్లా అధికారి నాగరాణి, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామపం చాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. మందులను అందజేశారు. రానున్న కాలంలో పారిశుద్ధ్య కార్మికులకు వారి పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందించడంలో ప్రాధాన్యతను ఇచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య సేవలను నించేందుకు ఏర్పాటుచేసిన టీం సభ్యులు డాక్టర్ రష్మీ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ అశ్విని ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ఎన్.సునీత పారిశుద్ధ్య కార్మికులు తమ పని సమయంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో భీమడోలు పంచాయతీ విస్తరణ అధికారి ఎ. సుందరి, వివిధ గ్రామ పంచాయతీకి చెందిన కార్యదర్శులు, కూటమి పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## నర్సాపురం నుండి హైదరాబాద్‌కు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్



నరసాపురం, మేజర్ న్యూస్ :నర్సాపురం నుండి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు కు నూతన బస్ సర్వీస్ ను శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు . సోమవారం స్థానిక బస్ స్టాండు నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి, ఎమ్మెల్యే నాయకర్ పాల్గొని, జెండా ఊపి ఈ బస్ సర్వీస్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, నర్సాపురం పట్టణం వాణిజ్య పరంగా ఎంతో పేరు గాంచిందని, అనేక మంది వ్యాపారస్తులు నిత్యం, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు ప్రయాణం సాగిస్తుంటారని, అలాంటి వారి కోసం త్వరలో మరిన్ని నూతన సర్వీసులను ఏర్పాటు చేస్తామని అన్నారు.అందులో భాగంగా ఈరోజు పట్టణం నుండి నేరుగా శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్ళు బస్ సర్వీస్ ను ప్రారంభించడం జరిగిందనిఅన్నారు.ఈ బస్ ప్రతీరోజుఉదయం 8.గంటలకు బయలుదేరుతుందని, మరలా శంషాబాద్ నుండి మరుసటి రోజు ఉదయం 7.30.ని.లకు బయలుదేరునని తెలిపారు. కావున నర్సాపురం నియోజకవర్గ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. టి. సి డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి.ధనలక్ష్మి, జనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, కౌన్సిలర్‌లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సాంబ, బందెల రవీంద్ర, సర్పంచ్ తిరుమాని వెంకటరాజు, ఒడుగు ఏసుబాబు,గుబ్బల మార్రాజు, దొండపాటి స్వాములు, గంటా కృష్ణ, వట్టిప్రోలు సతీష్, నిప్పులేటి తారక రామారావు, కొప్పాడ అనంత, టిడిపి నాయకులు జక్కం శ్రీమన్నారాయణ,పొన్నాల నాగబాబు, కొల్లు పెద్దిరాజు, కాగిత వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అర్జీదారుల్లో విశ్వసనీయత పెంపొందించాలి

**- కలెక్టర్ మహేష్ కుమార్**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వ హిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సమస్యలు పరిష్కరించి అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించే దిశగా పరిష్కార మార్గాలు క్రియాత్మకంగా చూపాలని డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయములో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) డివిజన ల్ స్థాయి,మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన 94 అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ పౌర సరఫరాలు త్రాగునీరు, సాగు నీటి సమస్యలు, డ్వాక్రా సంఘాలకు సంబంధించిన అర్జీలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనం తొలగింపు, స్థానిక సంస్థలకు స్టాంపు డ్యూటీ అడ్జస్మెంట్, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్, సర్వే సంబంధిత సమస్యలతో పాటు మెర్లపాలెం, లొల్ల, వాడపల్లి గ్రామాల్లో జిరాయితి భూములను రిజిస్ట్రేషన్ శాఖ దేవాదాయ భూములుగా వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయడంతో క్రయ విక్రయాలలో ఎదురవుతున్న ఇబ్బందులు గురించి మూడు గ్రామాల రైతులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. అలాగే ఉచిలి నుంచి లొల్ల లాకుల వరకు కాలువ గట్లు వెంబడి ఆక్రమణలు తొలగించాలని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు వచ్చిన అర్జీల పట్ల సానుకూలంగా స్పందించి నిర్ణీత కాలవ్యవధిలో, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలనునిర్ణీతకాలవ్యవధిలో పరిష్కరించా లన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. కొత్తపేట ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ, కొత్తపేట డిఎల్డీఓ ఎస్.టి.వి రాజేశ్వరరావు, ఎపిడి, జి.వి.కె.మల్లికార్జున రావు, ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశిల్దార్, టి.రాజేశ్వరరావు డివిజనల్, మండల స్థాయి అధికారులు గ్రామచివాలయ, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డులో కల్తీపై విచారణ జరపాలి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**తిరుపతిలో జరిగినటువంటి దైవ అపరాధ నిమిత్తం పట్టణంలోని శ్రీ వరాల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు సోమవారం నిరసన ర్యాలీనిర్వహించారు .తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలతో పాటు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గరనిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందించారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రికొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు , బిజెపి నరసాపురం ఇంచార్జ్ మేకల సతీష్ తదితరులుపాల్గొన్నారు.

# 'జల తరంగిణి' ఘటనలో ఇరువురి మృతదేహాలు లభ్యం

**- మరొకరి ఆచూకీ కోసం గాలింపు**




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని జల తరంగిణి జలపాతం వద్ద వాగులో గల్లంతైన ముగ్గురు వైద్య విద్యార్థులలో ఇరువురి మృతదేహాలు సోమవారం ఉదయం వెలికితీసారు. జలపాతం దిగువన ఇరువురు యువతుల మృతదేహాలను గుర్తించారు. మృతదేహాలను రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిని కె.సౌమ్య (20), అమృత (20)లుగా గుర్తించారు. కాగా మరో వైద్య విద్యార్థి హరదీప్ ఆచూకీ తెలియాల్సి ఉంది. సోమవారం నాడు జలతరంగిణి జలపాతం వద్ద పోలీసులు అటవీ శాఖ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకపోయిందని అధికారులు తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రంపచోడవరంలో ఆసుపత్రి వద్ద మృతదేహాలు చూసి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజ్ నుండి 13 మంది వైద్య విద్యార్థులు విహారయాత్ర కోసం ఆదివారం మారేడుమిల్లి వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఐదుగురు వైద్య విద్యార్థులు స్నానానికి వెళ్లి జలపాతం వద్ద ప్రమాదంలో చిక్కుకున్నారు. కాగా ఇరువురి విద్యార్థులను స్థానికులు కాపాడారు. విహారయాత్ర కోసం సుదూర ప్రాంతాల నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చిన పర్యాటకులు వారికి సరైన అవగాహన లేకపోవడంతో వాగులు, జలపాతాలు వద్ద ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు. పోలీసులు, అధికారులు ఒక పక్క హెచ్చరికలు జారీ చేస్తున్నా వాటిని ఖాతరు చేయకుండా వెళ్లి ప్రమాదం బారిన పడుతున్నారు.

## మాల నాయకులు హౌస్ అరెస్ట్

నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని చించి వేయటాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగాసోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు మాలల ఐక్యవేదిక సన్నద్ధమయింది. నరసాపురం నియోజకవర్గం మాలల ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులను, ప్రముఖులనుపోలీసులు ఉదయం 6 గంటల నుండి హౌస్ అరెస్ట్ చేశారు.అధ్యక్షులు సో దదాసి శ్రీధం ను సరిపల్లిలోని ఆయన నివాసంలో, కార్యదర్శి కాకిలేటి ఆనందకుమార్‌ను చి ట్టవరంలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎంపీగా పనిచేసి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రామకృష్ణంరాజుకు ప్రజాస్వా మ్యం పైన, రాజ్యా ంగం పైన అవగాహన లేదని అన్నారు. రాజ్యా ంగం కల్పించిన హక్కుల వల్లనే ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారని అటువంటి రాజ్యాంగ నిర్మాత ఫ్లెక్సీ ని చించి వేయటం దుర్మార్గం అని అన్నారు. రఘురామకృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, ఎమ్మెల్యే పదవి నుండి డిస్మిస్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# "పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి

**రైతులకు ఎమ్మెల్యే చింతమనేని సూచన**




**పెదవేగి,మేజర్‌న్యూస్:**సాగులో సాంకేతిక మెళకువలు నేర్పి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయటమె లక్ష్యంగా ప్రారంభించిన"పొలం పిలుస్తుంది"కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలనీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమ పోస్టర్ ను దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం కూటమినాయకులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన మరింత అవగాహన, నైపుణ్యము, కొత్త పద్ధతులను వారి అక్షరాస్యత స్థాయిలకు అనుగు ణంగా సులభంగా అర్థమయ్యే రీతిలో అందజేస్తూ, పంట ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికతలు వ్యాప్తి చేయడం ద్వారా, సాగు వ్యయాన్ని తగ్గించడం,మెరుగైన సాగుపద్ధతులను అవలంబించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఆదాయ స్థాయిలను పెంచడమే లక్ష్యంగా "పొలం పిలుస్తుంది" అనే కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఖరీఫ్‌లో 4 నెలలు, రబీలో 4నెలలు పాటు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుం దని,ఈకార్యక్రమాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, బొప్పన సుధా,లావేటి శ్రీనివాస్,నంబూరి నాగరాజు, వ్యవసాయశాఖ అదనపుసంచాలకులు వై.సుబ్బారావు, వ్యవసాయ శాఖ అధికారులు ముత్యాల ప్రియాంక, జీవన సంధ్య, ప్రదీప్ కుమార్ సహా పలువురు కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు,కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారంన పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు కేంద్రాన్ని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితులను, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేసారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పలు విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. సుప్రియకు సూచనలు, సలహాలు అందించారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ అంజయ్య, డా.గణేష్, డా.జాన్ హారీసన్, డా.రామకృష్ణ, నాయ కులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మునికోటి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్,గంట కృష్ణ, బందెల రవీంద్ర, పోలిశెట్టి సాంబ, నిప్పులేటి తారక రామారావు, ఏవి రమణ,కౌన్సిలర్ తోట అరుణ,కొప్పాడ కృష్ణవేణి, ఏడుకొండలు పాల్గొన్నారు.

## దళిత సంఘాలు ఆందోళన.. ఎమ్మెల్యే రఘురామపై పీఎస్‌లో ఫిర్యాదు

భీమడోలు,మేజర్‌న్యూస్: కాళ్ల మండలం ఏలూరుపాడులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ సర్పంచ్ ఎస్సీ ఛాంబర్ అధ్యక్షులు డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం భీమడోలు జంక్షన్‌లో దళితసంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. తక్షణం రఘురామ పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని ఆయనను అసెంబ్లీ నుండి భర్తరఫ్ చెయ్యాలంటూ దళిత నాయకులు నినాదాలు చేసారు. ఆందోళనలో భాగంగా భీమడోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ చలపతిరావుకు ఫిర్యాదుచేసారు.ఈసందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై,దళితులపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. రఘురామకృష్ణంరాజు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే చలో ఏలూరుపాడు పిలుపునిస్తామన్నారు. ధర్నాలో దళిత నాయకులు ముళ్లగిరి జాన్సన్,పాముమాన్సింగ్,అంబటి నాగేంద్ర ప్రసాద్, వెంపా వెంకట్రావు, కూరపాటి రవికుమార్. కుచేర్ల రాజేష్, కాలి రవి తదితరులు పాల్గొన్నారు.